www.prajasakti.com

ప్రజాశక్తి

ఆదివారం 17 డిసెంబర్ 2023 | 5 | కాకినాడ

మెగా రక్తదాన శిబిరం

ప్రజాశక్తి - ఏలేశ్వరం

టిడిపి నాయకుడు, వార్డ్ కౌన్సిలర్ బొద్దిరెడ్డి గోపి పుట్టినరోజును పురస్కరించుకుని 54 మంది యువకులు రక్తదానం చేశారు. అనంతరం భవిత పాఠశాలలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో బైక్ ర్యాలీ నిర్వహించి బాలాజీ చౌక్ సెంటర్ లో భారీ కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గొల్లపల్లి బుజ్జి, కౌన్సిలర్లు మూది నారాయణస్వామి, ఎండగుండి నాగబాబు, పెంద్ర శ్రీను, కోణాల వెంకటరమణ, భజంతుల మణి, నాయకులు బస ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం చేస్తున్న యువకులు

సిట్టింగులకు తప్పని సెగ..!

- తెర మీదకు కొత్త ముఖాలు
- ఎంఎల్‌ఎల్లో మొదలైన గుబులు

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

'కాస్త ముందుగానే ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం కన్పిస్తోంది. మంత్రులు క్షేత్ర స్థాయిలో మరింత సమర్థవంతంగా పని చేయాలి. ఎన్నికలు ఎప్పుడు జరిగినా సిద్ధంగా ఉండాలి' అని శుక్రవారం జరిగిన క్యాబినెట్ సమావేశంలో మంత్రులకు సిఎం జగన్ పిలుపునిచ్చారు. ఎన్నికలు వేడి మొదలు కానున్న నేపథ్యంలో అధికార పార్టీ తన వ్యూహాలకు మరింత పదును పెట్టింది. గెలుపే లక్ష్యంగా అడుగులు వేస్తున్నట్టు కనిపిస్తోంది. బలహీనపడిన నియోజకవర్గాలపై ప్రత్యేక దృష్టి సారించింది. ప్రత్యర్థులను బలంగా ఢీ కొట్టే నేతలను రంగంలోకి దింపి మరోసారి అధికారంలోకి రావడానికి ప్రణాళికలు సిద్ధం చేసుకుంటుంది. కొన్ని నియోజకవర్గాల్లో ఇన్‌ఛార్జ్‌లను నియమించేందుకు కసరత్తులు చేస్తున్నట్లు తెలుస్తోంది.

2019 ఎన్నికల్లో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో మూడు ఎంపి స్థానాలతోపాటు, 4 స్థానాలు మినహా మిగిలిన 15 స్థానాల్లో వైసిపి విజయం సాధించింది. వైసిపి తన నాలుగున్నరేళ్ల పాలనలో సంక్షేమ పథకాలు అమలు తప్ప సాధించిన అభివృద్ధి ఏమీ కనబడటం లేదని ప్రజల నుంచి పెద్ద ఎత్తున విమర్శలు ఎదుర్కొంటోంది. ఈ నేపథ్యంలో మరో మూడు నెలల వ్యవధిలోనే 2024 ఎన్నికలు సమీపిస్తున్నాయి. మళ్లీ ఎలాగైనా అధికారం చేజిక్కించుకునే పనిలో అధికార పార్టీ వేగంగా పావులు కదుపుతోంది. ప్రతిపక్షాల ఎత్తులను చిత్తు చేసి గెలుపు కోసం కొన్ని నియోజకవర్గాల్లో ఇన్‌ఛార్జుల మార్పులు, చేర్పులు చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఇక్కడ కూడా కొన్ని చోట్ల రేపో మాపో ఇన్‌ఛార్జుల నియామకాలు ప్రకటిస్తారనే ప్రచారం జోరుగా సాగుతోంది. జగ్గంపేట ఎంఎల్‌ఎ జ్యోతుల చంటిబాబుపై ప్రజల్లో వ్యతిరేకత ఉన్నట్లు గమనించిన అధిష్టానం ఆయన స్థానంలో మాజీ మంత్రి తోట నరసింహాన్ని రంగంలోకి దించుతున్నట్లు సమాచారం.

ప్రత్తిపాడులో ఎంఎల్‌ఎ పర్వత ప్రసాద్ సొంత పార్టీలోనే తీవ్ర అసంతృప్తిని మూటగట్టుకున్న తరుణంలో ఇన్‌ఛార్జ్‌గా పర్వత జానకి దేవిని, సొంత క్యాడర్‌ను పక్కన పెట్టి నియోజకవర్గానికి సంబంధం లేని వ్యక్తులకు పదవులు ఇవ్వడం, సీనియర్లను కాదని కొన్ని పదవులను అమ్ముకున్నారన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న పిఠాపురం ఎంఎల్‌ఎ పెండెం దొరబాబు స్థానంలో ఇన్‌ఛార్జ్‌గా మాజీ ఎంపి వంగా గీతను అధిష్టానం నియమిస్తున్నట్లు ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రచారం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆయా సిట్టింగ్ ఎంఎల్‌ఎలకు వచ్చే ఎన్నికల్లో సీట్లు లేవని ఈ పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి. దీంతో ఎంఎల్‌ఎల్లో ఆందోళన ఎక్కువైంది. అధిష్టానాన్ని కలిసి తమ అభిప్రాయాలను చెప్పి ఎలాగైనా సీటు తమకే ఇవ్వాలని పట్టుబట్టే అవకాశం కనిపిస్తుంది.

ఎంపిలు ముగ్గురూ అసెంబ్లీకే...

ముగ్గురు ఎంపిలూ ఈసారి అసెంబ్లీ నియోజకవర్గానికే పోటీ చేసే అవకాశాలు కన్పిస్తున్నాయి. కాకినాడ ఎంపి స్థానానికి ఇప్పటికే పారిశ్రామిక వేత్త చలమలశెట్టి సునీల్‌ను పోటీ చేయించాలని వైసిపి భావిస్తోంది. ప్రస్తుత ఎంపి వంగా గీత పిఠాపురం నుంచి పోటీ చేయించేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రచారం జరుగుతుంది. అలాగే రాజమహేంద్రవరం ఎంపి మార్గాని భరత్ రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గం నుంచి పోటీలోకి దిగుతారని ప్రచారం జరుగుతోంది. రాజమండ్రి ఎంపీ అభ్యర్థిగా కొవ్వూరుకు చెందిన పారిశ్రామిక వేత్తను రంగంలోకి దించుతారనే తెలుస్తోంది. అమలాపురం ఎంపి చింతా అనురాధ అమలాపురం లేదా పి.గన్నవరం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీలో ఉంటారని ఆమె అనుచరులు ప్రచారం చేస్తున్నారు. ఈ పార్లమెంటు స్థానం నుంచి మాజీ ఎంపి పండుల రవీంద్ర బాబును పోటీ చేయించే అవకాశం కనిపిస్తోందని పార్టీలో చర్చ సాగుతోంది.

సిట్టింగ్‌ల్లో ఉత్కంఠ

కాకినాడ జిల్లా పరిధిలోని తుని, కాకినాడ సిటీ, కాకినాడ రూరల్, పెద్దాపురం స్థానాల్లో మాత్రమే క్లారిటీ కనిపిస్తుంది. మిగిలిన మూడు చోట్లా అభ్యర్థుల మార్పు ఖాయంగా కనిపిస్తుంది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ముమ్మిడివరం, రాజోలు, కొత్తపేట, మండపేట మినహా మిగిలిన చోట్ల టిక్కెట్లు మార్పే అవకాశం ఉంది. అమలాపురం ఎంఎల్‌ఎగా ఉన్న మంత్రి విశ్వరూప్‌పై సొంత సామాజిక వర్గంలోనే అసంతృప్తి కనిపిస్తోంది. దీంతో అతని తనయుడికి పాయకరావుపేటకు కేటాయించే అవకాశం కనిపిస్తోంది. వేణుకి శెట్టి బలిజ సామాజిక వర్గంలో వ్యతిరేకత ఉన్న నేపథ్యంలో రామచంద్రపురం టిక్కెట్ కాకుండా రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గం నుంచి పోటీలో నిలపాలని పార్టీ అధిష్టానం నిర్ణయించినట్టు సమాచారం. ఇప్పటికే ఎంఎల్‌ఎ అభ్యర్థులుగా రాజమహేంద్రవరం అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో ఇన్‌ఛార్జులుగా వ్యవహరిస్తున్న డాక్టర్ గూడూరి శ్రీనివాస్, చందన నాగేశ్వర్‌లకు పార్టీ అధిష్టానం మొండిచేయి చూపనుందని, ఇప్పటికే వారికి పార్టీ అధిష్టానం చెప్పకనే చెప్పినట్లు ప్రచారం జరుగుతోంది. రాజానగరం, అనపర్తి, నిడదవోలు నియోజకవర్గాల మినహా కొవ్వూరు, గోపాలపురం, రాజమహేంద్రవరం అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో మార్పులు తప్పవని తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే తిరిగి ఎంఎల్‌ఎ టిక్కెట్లను ఆశిస్తున్న వారంతా వైసిపి రీజనల్ కో ఆర్డినేటర్ మిథున్ రెడ్డిని ఒప్పించుకునే ప్రయత్నాల్లో ఉన్నట్లు సమాచారం.

ఎంఎల్‌సి షేక్ సాబ్జి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న సిపిఎం రాష్ట్ర నేత దడాల సుబ్బారావు

ఉపాధ్యాయ, ప్రజాతంత్ర ఉద్యమానికి తీరని లోటు

-ఎంఎల్‌సి సాబ్జి సంతాప సభలో దడాల

ప్రజాశక్తి - కాకినాడ

ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ నియోజకవర్గ ఎంఎల్‌సి షేక్ సాబ్జీ మృతి ఉపాధ్యాయ, ప్రజాతంత్ర ఉద్యమాలకు తీరనిలోటని సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు దడాల సుబ్బారావు అన్నారు. శనివారం స్థానిక సుందరయ్య భవన్‌లో సాబ్జీ సంతాప సభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి సిపిఎం, ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజిలి ఘటించారు. ఈ సందర్భంగా దడాల సుబ్బారావు మాట్లాడుతూ సాబ్జీ మరణం ఉపా ధ్యాయ, ప్రజాతంత్ర ఉద్యమానికి తీరని లోటని అన్నారు. శాసనమండలిలో ఉపాధ్యాయ, ఉద్యోగుల, ఇతర కార్మిక వర్గాల వాణిని వినిపిం చారని ఆయన తెలిపారు. రాష్ట్రంలో యుటిఎఫ్ నిర్మాణంలో ప్రముఖ పాత్ర పోషించారని తెలిపారు. అంకిత భావంతో పని చేసేవారని కొనియాడారు. సిపిఎం జిల్లా నాయకులు కెఎస్.శ్రీనివాస్, ఆర్‌పిఐ రాష్ట్ర నాయకులు అయితా బత్తుల రామేశ్వరరావు, సిఐటియు కాకినాడ రూరల్ కార్యదర్శి టి.రాజా, ఎస్‌ఎఫ్‌ఐ. జిల్లా కార్యదర్శి ఎంజి.సూరిబాబులు ఎంఎల్‌సి సాబ్జీతో ఉన్న అనుబంధాన్ని పంచు కున్నారు. ఈ కార్యక్రమంలో పి.రామకృష్ణ, జుత్తుక శ్రీనివాస్, సిహెచ్.విజయ్ కుమార్, పి.నాగదేవి, సిహెచ్.పద్మ, కె.సింహాచలం, సిహెచ్. అజయ్ కుమార్, చైతన్య రెడ్డి, వరహాలు, వి.చంద్రరావు పాల్గొన్నారు.

36 గంటల ధర్నా విజయవంతం

ప్రజాశక్తి - కాకినాడ

ఆశా వర్కర్స్ 36 గంటల ధర్నా విజయవంతంగా జరిగిందని ఆశ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు చంద్రమల్ల పద్మా, నర్లా ఈశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు. కాకినాడ జిల్లా వ్యాప్తంగా ఆశా వర్కర్లందరూ కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు, మెడికల్ లీవులు, ప్రభుత్వ సెలవులు ఇవ్వాలని, 10 లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్ ఇవ్వాలని, డిమాండ్ చేశారు. ఈమ పోరాటానికి మద్దతుగా నిలిచిన ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీల నాయకులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

చేనేత విభాగం రాష్ట్ర కార్యదర్శిగా సింహాచలం

ప్రజాశక్తి - పెదపూడి

వైసిపి చేనేత విభాగం రాష్ట్ర కార్యదర్శిగా పెదపూడికి చెందిన వైసిపి మండల బిసి సెల్ కన్వీనర్, పద్మశాలీల సంఘం కాకినాడ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు పప్పు సింహాచలం నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మేరకు తనకు రాష్ట్ర కమిటీ నుంచి ఉత్తర్వులు అందాయన్నారు. వైసిపి విజయానికి అంకితభావంతో పనిచేస్తానన్నారు. ఆయనకు పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

విప్లవ చైతన్యమూర్తి బోయి భీమన్న

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

సాంఘిక దురాచారాలను నిర్మూలించడానికి బోయి భీమన్న విశేష కృషి చేశారని రూరల్ మండల ఎస్‌సి, ఎస్‌టి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎం.సుబ్బారావు అన్నారు. స్థానిక బోటు క్లబ్ ఉద్యానవనంలో బోయి భీమన్న విగ్రహం వద్ద ఆయన వర్ధంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ అక్షరాలే ఆయుధంగా బోయి భీమన్న జీవించారని అన్నారు. ఆయన రాసిన పాలేరు, కూలి రాజు, గుడిసెలు తగలబడుతున్నాయి వంటి నాటకాలు మన రాష్ట్రంలో సంచలనం కలిగించాయని గుర్తు చేశారు. భాష, కవిత్వం పట్ల భీమన్నకు స్పష్టమైన ఆధునిక అభిప్రాయాలు ఉండేవని అన్నారు. సృజనాత్మక రచనలతోపాటు గొప్ప విమర్శకుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, ఎస్.శ్రీ నగేష్ తదితరులు పాల్గొన్నారు

దవులూరికి స్వాగతం పలుకుతున్న మహిళ

ఎంఎల్‌ఎగా గెలిపించండి

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

రాబోవు ఎన్నికల్లో పెద్దాపురం నియోజకవర్గం నుంచి ఎంఎల్‌ఎగా తనను గెలిపించాలని రాష్ట్ర హౌసింగ్ ఛైర్మన్ దవులూరి దొరబాబు కోరారు. శనివారం సామర్లకోట సచివాలయం-2 పరిధిలో గడపగడపకు వైసిపి కార్యక్రమం జరిగింది. మున్సిపల్ వైస్ ఛైర్మన్ వార్డు కౌన్సిలర్ ఊబా జాన్ మోజేస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో దొరబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన వైసిపి శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో తాను ఎంఎల్‌ఎ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని, మీ అభిమానాన్ని చూపించి తనను ఎంఎల్‌ఎగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పిట్టా సత్యనారాయణ, పాలిక కుసుమ చంటిబాబు, పాగా సురేష్ కుమార్, జాట్లా మోహన్, తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

విద్యుత్ సబ్ స్టేషన్ మరమ్మతుల్లో భాగంగా ఆదివారం ఉదయం ఆరు గంటల నుంచి 10 గంటల వరకూ విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఇఇ ఎవిఎన్‌డిఎస్.ప్రభాకర్ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

'నోటికి రిబ్బన్లు...కళ్లకు గంతలు'

-ఐదో రోజుకు చేరిన అంగన్‌వాడీల సమ్మె - మండల కేంద్రాల్లో ప్రదర్శనలు

ప్రజాశక్తి - యంత్రాంగం

అపరిష్కృతంగా ఉన్న తమ డిమాండ్ సాధన కోసం అంగన్‌వాడీల సమ్మె శనివారం నాటికి ఐదో రోజుకు చేరింది. జిల్లా కేంద్రంతోపాటు, ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయాలు, మండల కేంద్రాల్లో నోటికి నల్ల రిబ్బన్లు కట్టుకుని ప్రదర్శనలు చేశారు. కళ్లకు గంతలు కొట్టుకుని శిబిరాల్లో నిరసన వ్యక్తం చేశారు. **తాళ్లరేవు** ఎంఎల్‌ఎలు, ఎంపీలు రూ. 2 లక్షలకు పైగా జీతాలు తీసుకుంటూ పదవి అనంతరం రూ. 50 వేలు పెన్షన్ తీసుకుంటున్నారని, అంగన్‌వాడీలకు జీతాలు పెంచమంటే ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తుందని సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వ శేష బాబ్జి అన్నారు. స్థానికంగా జరిగిన అంగన్‌వాడీల నిరసన శిబిరంలో ఆయన మాట్లాడారు. అంగన్‌వాడీల సమస్య అందరిదిగా భావించాలని కోరారు. అంగన్‌వాడీ కార్యకర్తలకు రూ.11,500, ఆయాకు రూ.7000 వేలు మాత్రమే వేతనం అందుతుందని అన్నారు. అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకపోతే తెలంగాణాలో కేసిఆర్‌కు పట్టిన గతే రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డికి పడుతుందని హెచ్చరించారు. కేంద్రాల తాళాలు పగలగొట్టమని మేము ఆదేశించలేదని మంత్రి బొత్స సత్యనారాయణ అంటున్నారని, అదే నిజమైతే తాళాలు పగలగొట్టిన వైసిపి నాయకులపై కేసులు పెట్టాలని శేష బాబ్జి డిమాండ్ చేశారు. అగన్‌వాడీల ఆందోళనకు ఆశ కార్యకర్తలు మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు నాగలక్ష్మి మాట్లాడారు. మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ ఉంగరాల వెంకటేశ్వర రావు మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పద్మజ, అనంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. **పెద్దాపురం** స్థానిక మున్సిపల్ సెంటర్‌లో నిర్వహిస్తున్న సమ్మె శిబిరం వద్ద అంగన్‌వాడీలు కళ్ళకు గంతలు కట్టుకుని నిరసన తెలిపారు. యూనియన్ నాయకులు తలారి నాగమణి మాట్లాడుతూ రాష్ట్రంలో 1,40,000 మంది అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు సమ్మె చేస్తుంటే ప్రభుత్వం నిమ్మకనీరెత్తినట్లు వ్యవహరించడం దారుణమన్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పాండవ గిరి పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు నీలం శ్రీను, చావల చందు, కరణం అప్పారావు, గొల్ల భద్ర రావు, బుడ్డి సత్యనారాయణ, కురుపూడి శివకుమార్, ప్రయివేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు చింతల సత్యనారాయణ, కార్పెంటర్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు అర్జున రావు సమ్మెకు మద్దతు తెలిపారు. తొలుతగా రోడ్డు ప్రమాదంలో మరణించిన ఎంఎల్‌సి షేక్ సాబ్జి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు అమల, ఎస్తేరు రాణి, నాగమణి, వరలక్ష్మి, ఫాతిమా, తదితరులు పాల్గొన్నారు. **కాకినాడ రూరల్** తహశీల్దార్, ఇంద్రపాలెం లాకుల వద్ద నిర్వహిస్తున్న అంగన్‌వాడీల ధర్నా కొనసాగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్‌ఎ పిల్లి అనంతలక్ష్మి పాల్గొని సంఘీభావం తెలిపారు అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాల్సిన వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. తమ ప్రభుత్వం రాబోయే నాలుగు నెలల్లో అధికారంలోకి రానుందని, అంగన్‌వాడీల సమస్యలను చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి మ్యానిఫెస్టోలో పెట్టించి పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు మేడిశెట్టి వెంకటరమణ, చెక్కల రాజకుమార్ పాల్గొని సంఘీభావం తెలిపారు. తొలుతగా ఎంఎల్‌సి షేక్ సాబ్జి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. యూనియన్ నాయకులు వాడపల్లి వీరమణి, జి.వరలక్ష్మి, యు.రాజేశ్వరి, పివి.లక్ష్మి, జి.వేపారమ్మా, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు. **కరప** స్థానిక తాహశీల్దార్ కార్యాలయం నిరసన కార్యక్రమం కొనసాగింది. కాకినాడ రూరల్ ప్రాజెక్ట్ అధ్యక్షురాలు ఎం.వీరవేణి, కరప ప్రాజెక్ట్ నాయకురాలు ఎస్.వరలక్ష్మి, సిఐటి మండల నాయకులు రాంప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిబిరంలో ముందుగా ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ షేక్ సాబ్జి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం శిబిరంలో నోటికి నల్ల రిబ్బన్లు ధరించి నిరసన వ్యక్తం చేశారు. టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పెంకె శ్రీనివాస్ బాబా, మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు దేవ్ వెంకటేశ్వరరావు, జనసేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి భోగి రెడ్డి గంగాధర్, జనసేన మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పేపకాయల పవన్ కుమార్ మద్దతు పలికారు. యూనియన్ నాయకులు పి.వీరవేణి, ఎస్.వరలక్ష్మి నారాయణమ్మ, తదితరులు పాల్గొన్నారు. **ఏలేశ్వరం** స్థానిక ఐసిడిఎస్ సెక్టార్ కార్యాలయం వద్ద జరుగుతున్న అంగన్‌వాడీల నిరసన కొనసాగుతోంది. ఈ శిబిరానికి ప్రత్తిపాడు జనసేన పార్టీ ఇన్‌ఛార్జ్ వరుపుల తమ్మయ్య బాబు పాల్గొని మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో వరుపుల సత్యప్రభ, ఉమ్మిడి వెంకట్రావు, పిసిసి సభ్యులు ధర్నాలకోట శ్రీను, బిఎస్‌యు రాష్ట్ర సమన్వయకర్త అనూష యాదవ్, సిఐటియు నాయకులు టి.జీవా, రొంగల ఈశ్వరరావు సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకరపల్లి సునీత, అల్లాడి లక్ష్మి, కె.హేమలత, నూక రత్నం పాల్గొన్నారు. **ప్రత్తిపాడు** స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద జరిగిన ధర్నాలో ఎపి కాంగ్రెస్ కిసాన్ సెల్ కో-ఆర్డినేటర్ ఉమ్మిడి వెంకటరావు, పిసిసి సభ్యులు ధర్నాలకోట శ్రీను పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వెంకటరావు అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్మిక సంఘ నాయకులు రొంగల ఈశ్వరరావు, ప్రత్తిపాడు నియోజకవర్గ సమన్వయ కమిటీ మెంబర్ పోతబత్తుల పెద్దబాబు మద్దతు తెలిపారు.

పెద్దాపురంలో కళ్లకు గంతలు కట్టుకుని నినదిస్తున్న అంగన్‌వాడీలు

తాళ్లరేవులో మాట్లాడుతున్న సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వా శేషబాబ్జి

ప్రత్తిపాడులో మద్దతిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటరమణ, శ్రీను

కార్టూ'నిజం'



గవర్నర్‌లు, సిఎంలు, ప్రధాని అందరివీ అవే పోకడలు అయినా మనది గొప్ప ప్రజాస్వామ్య దేశం..!!

గ్రామాలకు కేంద్ర పథకాలను తీసుకెళ్లాలి

ప్రజాశక్తి - కరప



చెక్కును అందిస్తున్న కేంద్ర మంత్రి సోంప్రకాష్, కలెక్టర్

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను గ్రామ స్థాయికి తీసుకెళ్లాలని కేంద్ర కమర్షియల్ మరియు ఇండస్ట్రియల్ శాఖా మంత్రి సోం ప్రకాష్ తెలిపారు. శనివారం మండలంలోని నడకుదురు గ్రామంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా ప్రజలకు మరింత ప్రయోజనం చేకూరాలని అన్నారు. 2047 నాటికి భారత దేశం అభివృద్ధి చెందిన దేశంగా ఉండాలని ప్రధానమంత్రి సంకల్పమన్నారు. దీనికోసం అన్ని స్థాయిల్లో అధికారులు సమన్వయంతో పనిచేసి దేశం ప్రగతి పథంలో ముందుకు తీసుకు వెళ్లాలని ఆయన సూచించారు .కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అర్హులైన ప్రతి పేదవాడికి చేర్చడమే ముఖ్య ఉద్దేశ్యమన్నారు. వికసిత భారత్ సంకల్పయాత్ర స్టేట్ కోఆర్డినేటర్ వేటుకూరి సూర్యనారాయణ రాజు మాట్లాడుతూ అట్టడుగున ఉన్న ప్రజలకు కేంద్ర ప్రభుత్వ పథకాలను చేర్చేందుకు కృషి జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా మాట్లడుతూ వికసిత్ భారత సంకల్ప యాత్ర ద్వారా కేంద్ర ప్రభుత్వ పథకాలు రాని వారిని గుర్తించి అందించడం జరుగుతుందని అన్నారు. జిల్లా లో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర విస్తృతంగా జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్‌పి సిఇఒ ఎం.రమణా రెడ్డి, డిపిఒ కె.భారతి సౌజన్య, జడ్‌పిటిసి యాళ్ళ సుబ్బారావు, ఎంపిపి పెంకే శ్రీ లక్ష్మి సత్తిబాబు పాల్గొన్నారు.

క్రీడా స్ఫూర్తితో పోటీలను కొనసాగించాలి

ప్రజాశక్తి - గండేపల్లి

క్రీడా పోటీలను ప్రారంభిస్తున్నడి.శ్రీనివాసరెడ్డి, తదితరులు

గెలుపు, ఓటమిలతో సంబంధం లేకుండా ప్రతీ ఒక్క క్రీడాకారుడు క్రీడా స్ఫూర్తితో పోటీల్లో పాల్గొనాలని జెఎన్‌టియుకె ఇంటర్ కాలేజ్ సెక్రటరీ డాక్టర్ జిపి.రాజు పిలుపునిచ్చారు. సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ ప్రాంగణంలో కాకినాడ జెఎన్‌టియుకె సెంట్రల్ జోన్ పరిధిలోని కళాశాలల "అథ్లెటిక్ ఛాంపియన్ షిప్ - 2023-2024" పోటీలు శనివారం ఘనంగా ప్రారంభ మయ్యాయి. జాతీయ పతాకం ఆవిష్కరణతో ప్రారంభమైన ఈ కార్యక్రమం ఆదిత్య క్యాంపస్ డైరెక్టర్, ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎమ్.శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబంధనలకు లోబడి నిష్ణాతులైన న్యాయనిర్ణేతల సమక్షంలో రెండు రోజులపాటు ఈ క్రీడాకారులు జరుగుతున్నాయని, తమ ప్రతిభకు పదును పెట్టి మంచి ఫలితాలు సాధించాలన్నారు. టోర్నమెంట్ పరిశీలకులు, అథ్లెటిక్ కోచ్ పిపివి.ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ జెఎన్‌టియుకె పరిధిలో అన్ని రకాల సదుపాయాలు ఆదిత్య కళాశాలలో ఉన్నాయని, ఎటువంటి ఖర్చుకు యాజమాన్యం వెనకాడకుండా అన్ని వసతులు సమకూర్చడమే కాకుండా చక్కటి భోజన వసతులు ఏర్పాటు చేసిందని అన్నారు. అధ్యక్షత వహించిన డాక్టర్ ఎమ్.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ జెఎన్‌టియుకె పరిధిలో నిర్వహించిన 11 ఛాంపియన్ షిప్ పోటీల్లో 10 సార్లు ఆదిత్య ఆతిథ్యం ఇవ్వడం గర్వకారణంగా ఉందన్నారు. డాక్టర్ ఎం.శ్రీనివాస రెడ్డి క్రీడా జ్యోతిని వెలిగించి పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రతినిధులు డాక్టర్ డోలా సంజయ్ ఎస్, డాక్టర్ ఆదిరెడ్డి రమేష్, జివి.ప్రతాప్ రెడ్డి, డీన్ జెడి.వెంకటేష్, ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల గ్రంథాలయ అధికారి కె.అశోక్‌కుమార్ పాల్గొన్నారు.

వైసిపి ఇన్‌ఛార్జ్‌గా జానకిదేవి..?

ప్రజాశక్తి - శంఖవరం

ప్రత్తిపాడు నియోజకవర్గానికి అధికార వైసిపికి కొత్త ఇన్‌ఛార్జ్ రాబోతున్నారా? అంటే అవుననే సమాధానం ఆ పార్టీ నాయకులు, కార్యకర్తల నుంచి వస్తుంది. ప్రస్తుతం ఎంఎల్‌ఎ పర్వత పూర్ణచంద్ర ప్రసాద్‌పై వ్యతిరేకత స్వపక్షమే విపక్షంగా మారిపోయి దాడిని ప్రారంభించింది. కొందరు ప్రజాప్రతినిధులు ఆయనపై వ్యతిరేకతతో అధికార పార్టీకి రాజీనామాలు చేసి ప్రధాన ప్రతిపక్ష టిడిపిలో చేరిపోయారు. దీంతో పార్టీ అధిష్టానం కొత్త ఇన్‌ఛార్జ్‌ని నియమించేందుకు కసరత్తు ప్రారంభించింది. ఈ నేపథ్యంలోనే ప్రస్తుతం ఎంపిపిగా ఉన్న పర్వత రాజబాబు సతీమణి జానకి దేవిని నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌గా నియమిస్తారనే ప్రచారం జోరుగా సాగుతోంది. ప్రస్తుత ఎంఎల్‌ఎ పర్వత పూర్ణచంద్ర ప్రసాద్, జానకిదేవిలు దగ్గర బంధువులే. మాజీ ఎంఎల్‌ఎ పర్వత బాపనమ్మకు జానకిదేవి కోడలు వరస. మొదటి నుంచి రాజకీయ కుటుంబానికి చెందిమీమె గత ఎన్నికల్లో పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ విజయానికి ఈమె ఇంటింటా ప్రచారంలో కీలకంగా వ్యవహరించారు. ఆ విధంగా ప్రజల్లో గుర్తింపును ఆమె పొందారు. దీనికితోడు భర్త రాజబాబు ఎంపిపిగా మండల ప్రజలకు సుపరిశుతులు. ఈ నేపథ్యంలోనే నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌గా ఒకటి, రెండు రోజుల్లోనే పార్టీ అధిష్టానం జానకీదేవిని ప్రకటించనున్నదని స్థానిక పార్టీ నాయకులు చెబుతున్నారు. ఈ ప్రచారంపై జానకిదేవిని 'ప్రజాశక్తి' పలుకరించగా పార్టీ అధిష్టానం ఇన్‌ఛార్జ్ పదవిని అప్పగిస్తే స్వీకరిస్తానని చెప్పారు.

నేరాలు ఘోరాలు

పాత ఇనుము షాప్‌లో పేలుడు -యువకుడు మృతి

ప్రజాశక్తి - అన్నవరం

అన్నవరం శివారు కొత్తపేటలో నిర్వహిస్తున్న పాత ఇనుప సామాలు షాపులో జరిగిన పేలుడు ప్రమాదంలో యువకుడు ఒకరు మృతి చెందినట్లు ఎస్ఐ కిషోర్‌బాబు తెలిపారు. రావికం పాడు గ్రామానికి చెందిన కోటిపల్లి లచ్చిబాబు(19) రెండేళ్లుగా పాత ఇనుము షాపులో పనిచేస్తున్నాడు. శనివారం సాయంత్రం లచ్చిబాబు లోపల ఉన్న చిన్న డ్రమ్ము మూత తీస్తుండగా ఒక్కసారిగా దాని నుంచి వెలువడిన గ్యాస్ లాంటి పదార్థం అతని ముఖానికి తగిలింది. దీంతో ఆ యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి తల్లిదండ్రులతోపాటు ఒక తమ్ముడు, అక్క ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి పంపించామని ఎస్ఐ కిషోర్ బాబు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

వారణాసిలో ఆత్మహత్య ఘటనపై కొనసాగుతున్న విచారణ

ప్రజాశక్తి-మండపేట

మండపేటకు చెందిన గుండవరపు కొండబాబు అతని భార్య ఇద్దరు కుమారులు ఇటీవల వారణాశిలో సామూహిక ఆత్మహత్యకు పాల్పడిన సంఘటనపై వారణాశి పోలీసులు మండపేటలో చేపట్టిన విచారణ శనివారం కూడా కొనసాగుతోంది. మరో వైపు పరారీలో ఉన్న నిందితుల కోసం గాలింపు చేపట్టినట్లు వారణాశిలోని దశసుమేగ్ స్టేషను ఎస్ఐ బిపిన్ పాండే శనివారం తెలిపారు. మతుల్లో ఒకరైన కొండబాబు పెద్ద కుమారుడు గుండవరపు రాజేష్ రాసిన సూసైడ్ నోట్లో ప్రస్తావించిన నిందితులు మండపేటకు చెందిన ఆటో కన్సెల్టెన్సీ నిర్వాహకుడు పెంటగట్ల ప్రసాద్, అందులో పనిచేసే తాపేశ్వరం గ్రామానికి చెందిన రామిరెడ్డి వీరలక్ష్మి, తాపేశ్వరం గ్రామానికి చెందిన మిఠాయి దుకాణం యజమాని మల్లిబాబులు పరారీలో ఉన్నారని వీరి కోసం గాలిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే స్థానిక బ్యాంకులో రాజేష్ చేతిరాతతో ఉన్న డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకున్నామన్నారు. శనివారం ఉదయం సత్యశ్రీ రోడ్డులో మతులు నివాసం ఉంటే అద్దె ఇంటి తాళాలు ఇంటి యజమాని, రెవెన్యూ, స్థానిక పోలీసు అధికారుల సమక్షంలో పగుల గొట్టారు. పోలీసులు లోనికి ప్రవేశించి ఆధారాల కోసం గాలించారు. రాజేష్ దస్తూరితో ఉన్న మరికొన్ని దస్త్రాలను స్వాధీనం చేసుకున్నారు. లభించిన ఆధారాలకు సంబంధించి ఉన్నతాధికారులకు డిఎస్‌పి జగదీష్ పాండే ఈ కేసులో ఎప్పటికప్పుడు సమాచారం అందించారు. వీటిని ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపి నిర్ధారణ చేయనున్నట్లు తెలిపారు. జగదీష్ పాండే ఇన్వెస్టిగేషన్ అధికారిగా ఉన్నారన్నారు. ఆయనతోపాటు కానిస్టేబుల్ దేవేంద్రయాదవ్, స్థానిక పట్టణ ఎస్ఐ కోన అప్పారావు, ఇతర సిబ్బంది ఉన్నారు.

మద్యం సీసాలతో ఇద్దరు అరెస్ట్

ప్రజాశక్తి - తాళ్లరేవు

ఎస్ఇబి అధికారులు శనివారం నిర్వహించిన వేర్వేరు దాడుల్లో 75 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. మద్యాన్ని అక్రమంగా తరలిస్తున్న ఇద్దరిని అరెస్టు చేశారు. తాళ్ళరేవు ఎస్ఇబి సిఐ. భవాని తెలిపిన వివరాల ప్రకారం...గుంటూరు జిల్లా తుమ్మలపాలెం గ్రామానికి చెందిన కంచర్ల నాగరాజు 25 మద్యం సీసాలను తరలిస్తుండగా తాళ్ళరేవు బైపాస్ రహదారిలో దాడి చేసి పట్టుకున్నామని తెలిపారు. ఈ దాడిలో నాగరాజును అరెస్టు చేసి మద్యం సీసాలతోపాటు తరలించేందుకు ఉపయోగించిన కారును సీజ్ చేసినట్లు తెలిపారు. గాడిమొగ పంచాయతీ చిన వలసల గ్రామానికి చెందిన వాతాడి మంగ అక్రమంగా విక్రయించేందుకు తీసుకెళున్న 50 మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ దాడిలో ఎస్ఐ ఎంవిబి.కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

డెంగీతో యువకుడు మృతి..?

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలంలోని సుంకరపాలెం పంచాయతీ బాబా నగర్ కు చెందిన గోడా శ్రీనివాస్ (31) అనే యువకుడు డెంగీ వ్యాధితో శనివారం మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం...ఇటీవల శ్రీనివాస్‌కు డెంగీ వ్యాధి సోకడంతో స్థానికంగా వైద్యం చేయించారు. ప్లేట్లెట్స్ తగ్గడంతో అత్యవసర పరిస్థితిలో యానం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే పరిస్థితి విషమించడంతో శనివారం ఆ యువకుడు మృతి చెందాడు. మృతుడు శ్రీనివాస్‌కు ఏడాది క్రితమే వివాహమైంది. 20 రోజుల క్రితమే కుమార్తె జన్మించింది. ఇంతలోనే ఈ దారుణం జరగడంతో కుటుంబ సభ్యులు శోకసముద్రంలో మునిగిపోయారు. అయితే ఆ యువకుడు డెంగీ వ్యాధి సోకి మృతి చెందాడా? అని స్థానిక వైద్య సిబ్బందిని ప్రశ్నించగా సమాధానం చెప్పేందుకు నిరాకరించారు. విశ్వజన కళామండలి జిల్లా అధ్యక్షులు వడ్డి ఏడుకొండలు, స్థానిక దళిత నాయకులు మృతిని కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు.

ఆగిన బస్సు..నిలిచిన ట్రాఫిక్

ప్రజాశక్తి-రాజానగరం

రాజానగరం-కాకినాడ ఎడిబి రోడ్డుపై శనివారం సాయంత్రం సుమారు ఐదు గంటలుపైగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. రంగంపేట మండలం ఎన్‌టి.రాజాపురం సమీపంలో రహదారి మధ్య గోతిలో ఆర్‌టిసి బస్సు పడడంతో రిపేరు వచ్చింది. దీంతో బస్సు ఆగిపోవడంతో వాహనాలు నిలిచిపోవడం వల్ల ట్రాఫిక్ రంగంపేట నుంచి రాజానగరం ఇరువైపులా పది కిలోమీటర్ల వరకూ అంబులెన్సులు, లారీలు, ప్రభుత్వ, ప్రైవేటు వాహనాలు అక్కడే ఉన్నాయి. రాత్రి తొమ్మిది గంటలకు రహదారి మధ్యలో ఆగిన బస్సును తొలగించడంతో వాహనాలు కదిలాయి. చలిలో వాహనదారులు, ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందు ఎదుర్కొంటున్నారు.

ఉద్యమ హోరు.. ప్రభుత్వం బేజారు..

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

అంగన్‌వాడీలు, ఆశాల ఉద్యమాలు గడచిన వారంలో హోరెత్తాయి. ఉద్యోగ భద్రత కల్పిస్తామని, మెరుగైన వేతనాలు ఇస్తామంటూ ప్రతిపక్ష నేతగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోని విషయం విధితమే. ఈ నేపథ్యంలో గత కొన్నేళ్లుగా దశల వారీ ఉద్యమాలు చేపట్టిన ఆశా, అంగన్‌వాడీలు తమ ఆవేదనను నిరస నల రూపంలో వ్యక్తం చేశారు. అంగన్‌వాడీలు సమ్మే చేపట్టగా, ఆశా వర్కర్లు 36 గంటల ధర్నాను చేపట్టారు. ఈ కార్యక్రమాలు పలు రాజకీయ పార్టీలతోపాటు, ప్రజాసంఘాలు, ఉద్యోగ సంఘాలు పాల్గొని తమ మద్దతు పలి కాయి. అంగన్‌వాడీల ఆందోళనలపై సానుకూలంగా స్పందించి పరిష్కార మార్గం చూపాల్సిన ప్రభత్వం పూర్తి భిన్నంగా వ్యవ హరించడంపై సర్వత్రా విమర్శలు విన్పిం చాయి. అంగన్‌వాడీ కేంద్రాలను సచివాల యాలకు మ్యాపింగ్ చేయించటంతోపాటు అక్కడి ఉద్యోగులే నిర్వహణ బాధ్యతలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేసింది. తాళాలను బద్దలు కొట్టి ప్రభుత్వం నియంతృత్వ వైఖరిని ప్రదర్శించింది. ఐదు రోజులైనా అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ గాడిన పడలేదు. ప్రభుత్వ బెదిరింపులకు సైతం తలొగ్గకుండా అంగన్‌వాడీలు తమ ఆందోళనలను కొనసాగి స్తున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పం దించి తమ సమస్యలను సానుకూలంగా స్పందించాలని ఆశాలు, అంగన్‌వాడీలు విజ్ఞప్తి చేస్తున్నారు.

మొక్కుబడిగా పంటనష్టం ఎన్యుమరేషన్

పంటనష్టంపై ప్రభుత్వం చేపట్టిన ఎన్యుమరేషన్ ప్రక్రియ 18వ తేదీతో ముగి యనుంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మిచౌంగ్ తుపాను ఫలితంగా ఉమ్మడి జిల్లాలో లక్షలాది ఎకరాల్లో పంట నష్టం జరిగింది. ఆరుగాలం శ్రమించిన అన్నదాత ప్రభుత్వ సాయం కోసం ఎదురు చూస్తున్నారు. అయితే ప్రభుత్వ నిబంధనల మేరకు నిర్దేశిత శాతానికి మించితేనే అనే పరిమితులు ప్రతిబంధకంగా మారాయి. మరోవైపు అత్యధిక సాగు కౌలు రైతులు సాగు చేస్తున్నారు. ఈ క్రాప్‌లో భూ యజమానుల పేర్లు నమోదు కావటంతో పంటనష్టం రైతులకు అందే పరిస్థితి కన్పించడం లేదు. దీంతో రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. గత ప్రభుత్వాలు ప్రతిఏటా రాయితీ బరకాలు అందించేవి. తడిచిన ధాన్యం కొనుగోలుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించేవి. రైతులను కొంత మేర ఆదుకునేవి. వైసిపి ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోలేదు. నాలుగేళ్లుగా బరకాల, ఇతర వ్యవసాయ యాంత్రీకరణ పథకాలకు మంగళం పాడింది. దీంతో రైతులు సొంత ఖర్చులతో ధాన్యం ఒబ్బిడి చేసుకోలేని పరిస్థితులు నెలకొన్నాయి. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి రైతులను ఆదుకునేందుకు చిత్తశుద్ధితో వ్యవహరించాలని రైతులు, రైతు సంఘాల ప్రతినిధులు కోరుతున్నారు.

గోదారి గలగలలు

ఎంఎల్‌సి సాబ్జి మృతితో విషాదఛాయలు

పిడిఎఫ్ ఎంఎల్‌సి షేక్ సాబ్జి మృతితో జిల్లాలో విషాద ఛాయలు అలుము కున్నాయి. ఉమ్మడి జిల్లాలో జరిగిన ప్రజా ఉద్యమాలతో ఎంఎల్‌సి సాబ్జికి విడదీయరాని అనుబంధం ఉంది. ఉపాధ్యాయ సంఘాల ఉద్యమాలు, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై జరిగిన అనేక పోరాటాల్లో ప్రత్యక్షంగా పాల్గొన్నారు. ఉద్యోగులు, ప్రజల గొంతుకై మండలిలో పలు సమస్యల పరిష్కారానికి చొరవ చూపించారు. రాజమహేంద్రవరంలో ప్రముఖ సంఘ సంస్కర్త కందుకూరి విరేశలింగం నెలకొల్పిన విద్యా సంస్థలను ప్రభుత్వపరం చేయాలని, పిడిఎఫ్ ఎంఎల్‌సిలు అప్పటి శాసనమండలి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ విఠపు బాలసుబ్రమణ్యం, ఎంఎల్‌సిలు ఐ.వెంకటేశ్వరరావు, కెఎస్. లక్ష్మణరావులను కలుపుకుని ప్రజల భాగస్వామ్యంతో పోరాటాలు చేశారు. పిడిఎఫ్ ఎంఎల్‌సిల కృషి ఫలితమే నేడు కందుకూరి విద్యా సంస్థలు ప్రభుత్వంలో విలీనం అయ్యా యి. అక్కడి ఉద్యోగుల వేతన సమస్యలపైనా పట్టుపట్టి జివో సాధించారు. అదేవిధంగా గోదావరి బాలోత్సవం గౌరవాధ్యక్షులుగా వ్యవహరిస్తూ ప్రభుత్వ, ప్రయివేటు విద్యా సంస్థలన్నీ పాల్గొనేలా కృషి చేశారు. విద్యార్థు లలోని సృజనాత్మకతను వెలికితీసేందుకు ఆ కార్యక్రమం విజయవంతానికి కృషి చేశారు. ఎంఎల్‌సి సాబ్జి మృతితో సహచర ఎంఎల్‌సిలు, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు దిగ్భ్రాంతి వ్యక్తం చేశాయి.

3 వేల కిలో మీటర్లు దాటిన యువగళం

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర జిల్లాలో 3 వేల కిలో మీటర్లు పూర్తి చేసుకుంది. దీంతో ఆ పార్టీ నేతలు, కార్యకర్తల్లో మరింత ఉత్సాహం నిపింది. టిడిపి అధినేత నారా చంద్రబాబు అరెస్టుతో తాత్కాలికంగా బ్రేక్ పడిన పాదయాత్ర తిరిగి ప్రారంభమైంది. తుపాను నేపథ్యంలో తాత్కాలికంగా వాయిదా పడినప్పటికీ తిరిగి ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ముందుకు సాగుతోంది. రాబోయే ఎన్నికలను ఏ మాత్రం ప్రభావం చూపుతుందో వేచిచూడాల్సి ఉంది.

యానాం వార్తలు

పుదిచ్చేరి పిసిసి అధ్యక్షుడుని కలిసిన మల్లాడి సత్తిబాబు

మత్స్యకారులకు పరిహారం విడుదల చేయాలి

ప్రజాశక్తి - యానాం

ఒఎన్‌జిసి ద్వారా మత్స్యకారులకు ఇచ్చే నష్ట పరిహారాన్ని తక్షణమే విడుదల చేయించేలా చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు పుదుచ్చేరి పిసిసి ప్రెసిడెంట్, ఎంపి వి.వైద్యలింగంను కోరారు. ఎపి బిసిసేన జెఎసి జనరల్ సెక్రటరీ మల్లాడి సత్తిబాబు, మల్లాడి బీరస్వామిలు ఆయనను పుదుచ్చేరిలో కలిశారు. యానాం నియోజకవర్గంలో ఉన్న బాధిత మత్స్యకారులకు తక్షణమే పరిహారం ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈమేరకు వైద్యలింగం పుదుచ్చేరి ఫిషరీస్ డైరెక్టర్‌తో ఫోన్లో మాట్లాడి మత్స్యకారులకు రావలసిన నష్ట పరిహారం అందించంలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రశ్నించారు. సంక్రాంతికి ముందుగానే అందరికి నష్ట పరిహారం సొమ్మును అందించాలనే పనిచేస్తున్నట్లు వివరించారని వారు తెలిపారు.

అధిష్టానంపై నమ్మకం ఉంది

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్

వైసిపి అధిష్ఠానంపై తమకు నమ్మకం ఉందని ఎంఎల్ఎ జ్యోతుల చంటిబాబు అనుచర ప్రజా ప్రతినిధులు అన్నారు. మండల కేంద్రమైన జగ్గంపేటలో పార్టీ కార్యాలయం వద్ద శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ జనపరెడ్డి బాబు, కిర్లంపూడి ఎంపిపి తోట రవి, ఉప సర్పంచ్ బండారు రాజాలు మాట్లాడారు. మీడియాలో వచ్చిన వార్తలతో కార్యకర్తలతో నిరుత్సాహం వస్తుందనే అన్నారు. ఎంఎల్ఎ చంటిబాబు వల్ల పార్టీకి ఎటువంటి నష్టం లేదని, వైసిపి జగ్గంపేట నియోజకవర్గ క్యాడర్ అంతా ఆయన వెంటనే ఉన్నారని అన్నారు. చంటిబాబు రాకతోనే క్యాడర్ మరింతగా బలపడిందన్నారు. చంటిబాబుకే అధిష్ఠానం టిక్కెట్ ఇస్తుందనే నమ్మకం తమకు ఉందన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గానికి చెందిన జడ్‌పిటిసిలు, ఎంపిపిలు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి - పెదపూడి

మండలంలో ఎపీత్రయం గ్రామంలో షాక్ సర్క్యూట్ కారణంగా గృహాన్ని కోల్పోయిన కొల్లు ధనలక్ష్మి, కొల్లు వీర్రాజు, బొడ్డు నూకరాజు కుటుంబాలకు ఎంఎల్ఎ సత్తి సూర్యనారాయణ రెడ్డి చేతుల మీదుగా ఆర్థిక సాయాన్ని అందించారు శనివారం ప్రమాద స్థలాన్ని ఆయన సందర్శించి ప్రమాదానికి కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్థానిక వైసిపి నాయకులు సమకూర్చిన రూ.7,500 నగదు, 75 కేజీల బియ్యం, వస్త్రాలు, వంట సామాగ్రి, కాయగూరలను బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కేత తులసి శ్రీనివాస్, వైసిపి నాయకులు అద్దంకి ముక్తేశ్వరరావు, కోసూరి శ్రీనివాస్, అడబాల అనురాధ, దుర్గయ్య, గుండా ఈశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు రగ్గులు, దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి - పెద్దాపురం

గ్లోవిమ్ అసోసియేషన్ ఆఫ్ మినిస్ట్రీస్ అండ్ చర్చెస్ ఆధ్వర్యంలో శనివారం మండలం ఆనూరు గ్రామంలోని అరుంధతిపేటలోని 250 మంది పేదలు, వృద్ధులు, మహిళలకు సంస్థ ఛైర్మన్ ఎన్.చక్రవర్తి చేతుల మీదుగా రగ్గులు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చక్రవర్తి మాట్లాడుతూ తమ సంస్థ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ మానవసేవే మాధవ సేవ అన్న ధ్యేయంతో అవసరమైన వారికి తమ వంతు సహాయ సహకారాలు అందించాలన్నారు. సాటి మనిషిని ప్రేమించడం ద్వారానే సమాజంలో మానవత్వం విస్తరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిఎఫ్ నేషనల్ ప్రెసిడెంట్ జార్జి శ్రీమంతులు, పైడిమల్ల నాగరాజు, మూలయ్య, వల్లూరి సుబ్బారావు, నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

ముకుమ్మడి రాజీనామాలు చేస్తాం

ఎంఎల్ఎ పెండెం ఇంటి వద్ద పార్టీ శ్రేణులు, నమస్కరిస్తున్న ఎంఎల్ఎ పెండెం

ప్రజాశక్తి - పిఠాపురం

ఎంఎల్ఎ పెండెం దొరబాబుకు రాబోయే ఎన్నికల్లో టిక్కెట్టు ఇవ్వకపోతే మూకుమ్మడిగా రాజీనామాలు చేస్తామని వైసిపికి చెందిన ప్రజాప్రతినిధులు హెచ్చరించారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌గా వంగ గీతను నియమించినట్లు మీడియాలో వస్తున్న వార్తల నేపథ్యంలో శనివారం పలువురు ప్రజా ప్రతినిధులు, శ్రేణులు దొరబాబును కలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఏది ఏమైనా సరే పిఠాపురం టిక్కెట్టు దొరబాబుకి ఇవ్వాలని, లేకుండా తమ పదవులతోపాటు, పార్టీకి రాజీనామాలు చేస్తామని హెచ్చరించారు. దొరబాబుకు మద్దతుగా నిలిచిన వారిలో పట్టణ వైసిపి అధ్యక్షుడు బొజ్జ దొరబాబు, వైస్ ఛైర్‌పర్సన్ పచ్చిమళ్ళ జ్యోతి, గండేపల్లి బాబీ, కొత్తపల్లి బుజ్జి, మొగలి బాబ్జి, కారే శ్రీనివాస్, అనాలా సుదర్శన్, రాంబాబు, ఎంపిపిలు, దేవస్థానం ఛైర్మన్లు, పలువురు కౌన్సిలర్లు ఉన్నారు.

తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే పిల్లల్లో ప్రగతి

పేరెంట్స్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న సాయి రామకృష్ణ

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

పిల్లలు ఉన్నతమైన ప్రగతిని సాధించాలంటే అది తల్లీదండ్రుల ప్రోత్సాహం ద్వారానే ఊసాధ్యమని బచ్చు ఫౌండేషన్ మునిసిపల్ హైస్కూల్ హెచ్ఎం తోటకూర సాయి రామకృష్ణ అన్నారు. శనివారం నిర్వహించిన పేరెంట్స్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సంపూర్ణ ప్రగతికి పేరెంట్స్ సహకారం అవసరమని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అనేక సదుపాయాలను కల్పించడం జరుగుతుందని, వాటిని సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నతంగా ఎదిగాలని సూచించారు. పరీక్షల్లో రాణిస్తున్న విద్యార్థులతో ఉపాధ్యాయులు సెల్ఫీ తీసుకుని వారిని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో టీచర్లు వి.రాజు, జి.గోవిందు, కె.అరుణ, కెవివి. సత్యనారాయణ, ఎఎల్‌వి.కుమారి, కమిటీ సభ్యులు దాసరి రామాంజనేయులు పాల్గొన్నారు.

ఇన్‌ఛార్జ్‌ని మార్చకుంటే రాజీనామాలు...!

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

పెద్దాపురం నియోజక వర్గ వైసిపి ఇన్‌ఛార్జ్ దవులూరి దొరబాబును తొలగించకపోతే పార్టీకి రాజీనామాలు చేస్తామని వైసిపి అసమ్మతి నాయకులు హెచ్చరించారు. మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ గోలి వెంకట అప్పారావు చౌదరి గృహంలో వైసిపి అసమ్మతి వర్గ నాయకులు శనివారం ప్రత్యేకంగా భేటీ అయ్యారు. వైసిపి సీనియర్ నాయకులు గోలి వెంకట అప్పారావు చౌదరి (దొరబాబు) అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పార్టీ నాయకులను విస్మరించి కార్యకలాపాలను నిర్వహిస్తున్న దవులూరి దొరబాబును ఇన్‌ఛార్జ్ బాధ్యతల నుంచి తొలగించి మరో వ్యక్తిని నియమించాలన్నా డిమాండ్‌తోనే ఈ సమావేశాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ మేరకు పార్టీ అధిష్ఠానానికి లేఖ రాయనున్నట్లు అప్పారావు చౌదరి తెలిపారు. ఈ సమావేశంలో అచ్చంపేట సర్పంచ్ వీరంరెడ్డి చిన్నబాబు, తూర్పు పాకల మాజీ సర్పంచ్ పాఠంశెట్టి నాగారఘవ, పెద్దాపురం మునిసిపల్ మాజీ ఛైర్మన్ ముప్పన వీర్రాజు, రాష్ట్ర వైసిపి కార్యదర్శి కర్రీ వెంకటరమణ, ఆంధ్ర మాల మహానాడు అధ్యక్షుడు లింగం శివప్రసాద్, తిరుపతి నాయకులు రాజు మత్తల, మొయిళ్ల రాయన్న తదితరులు పాల్గొన్నారు.

దవులూరికి వ్యతిరేకంగా భేటీ అయిన అసమ్మతి వాదులు

సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం అధ్యక్షులుగా కళ్యాణ్

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మండల సర్వ శిక్ష ఉద్యోగుల సంఘం నూతన కమిటీ ఎంపిక శనివారం మండల విద్యాశాఖ కార్యాలయంలో జరిగింది. అధ్యక్షులుగా పి.కళ్యాణ్, ఉపాధ్యక్షులుగా ఎం.లావణ్య, కోశాధికారిగా వి.సువర్ణ రత్నం, కన్వీనర్‌గా డి.మూర్తి, కో కన్వీనర్‌గా బి.తరుణ్ కుమార్, మహిళా అధ్యక్షులుగా పి.పావని, గౌరవాధ్యక్షులుగా జి.ప్రకాశరావు ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. అనంతరం నూతన కమిటీ ఆధ్వర్యంలో తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండల విద్యాశాఖాధికారి - 2 విఆర్‌కె.చౌదరికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని, మినిమం టైం స్కేల్ అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

ఎంఇఒకు వినతిపత్రం అందిస్తున్న యూనియన్ నాయకులు

తూరంగిలో ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

తూరంగిలో సానా సతీష్ బాబు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని శనివారం నిర్వహిం చారు. ఈ శిబిరంలో పదుల సంఖ్యలో రోగులు పాల్గొని వైద్య సేవలందించారు. అవసరమైన వారికి ఫౌండేషన్ వైద్యులు ఉచితంగా బిపి, షుగర్ పరీక్షలు నిర్వహించారు. ఆరోగ్య పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు. ప్రతిరోజూ వ్యాయామం తప్పనిసరిగా చేయాలని, ప్రాణాయామానికి కొంత సమయం కేటాయించాలన్నారు. ఆహార విషయంలో వైద్యులు, డైటీషియన్ల సూచనల మేరకు నియమాలు పాటించి ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని తెలిపారు. సానా సతీష్ బాబు ఫౌండేషన్ తమ ఆరోగ్య పరిరక్షణ పట్ల శ్రద్ధ వహిస్తున్నందుకు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు బత్తుల స్వాతి, దుర్గాదేవి, ధరియాభి, సానా సతీష్ బాబు ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

వైద్య సేవలందిస్తున్న వైద్యులు

జివికె కిట్లను జాగ్రత్తగా భద్రపరచండి

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

జగనన్న విద్యా కానుకల కిట్లు పట్ల మండల విద్యాశాఖ అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సమగ్ర శిక్ష సిఎంఒ చామంతి.నాగేశ్వరావు అన్నారు. శనివారం మండల విద్యాశాఖ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జివికె కిట్లు ఇప్పటివరకు నిబంధనల ప్రకారం పంపిణీ చేయగా, మిగిలిన కిట్లను మండల విద్యాశాఖ కార్యాలయంలో జాగ్రత్తగా భద్రపరిచి ఉంచాలన్నారు. ఎందుకంటే జివికె ఫైవ్‌లో ఈ కిట్లను తగ్గించి రాబోయే కిట్లకు ఇండెంట్ పెడతామని తెలిపారు. జిల్లాలో 1, 59, 794 మంది పిల్లలకు జగనన్న విద్యా కానుక కిట్లు పంపిణీ చేశామన్నారు. అయితే దీనిలో సామర్లకోట మండల విద్యాశాఖ కార్యాలయంకి 9,259 జివికె ఇచ్చామని తెలిపారు. రోలు ప్రకారం కిట్లు ఇవ్వడం జరిగిందని, అయితే అధీకృతలో వచ్చిన రిపోర్టు ప్రకారం మాత్రమే కిట్లు జారీ అయినట్లుగా ప్రభుత్వం పరిగణిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి 2 పి.పుల్లయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న చామంతి నాగేశ్వరరావు

సజనాత్మకతను వెలికితీసేందుకు దోహదం

ప్రజాశక్తి - పెద్దాపురం

ఎగ్జిబిషన్‌ను ప్రారంభిస్తున్న దవులూరి

వైజ్ఞానిక ప్రదర్శనల ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు దోహదం చేస్తుందని హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ దవులూరి దొరబాబు అన్నారు. శనివారం స్థానిక పద్మనాభ కాలనీలోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన వైజ్ఞానిక ప్రదర్శనలను ఆయన ప్రారంభించారు. విద్యాశాఖ అధికారి శర్మ అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ చిన్ననాటి నుంచి వైజ్ఞానిక ప్రదర్శనలలో పాల్గొనడం వల్ల విద్యార్థులు ప్రతి అంశాన్ని కొత్త దృష్టితో సృజనాత్మకంగా పరిశీలిస్తారన్నారు. బాలలను వైజ్ఞానికంగా ప్రోత్సహించటం వల్ల భారతదేశం శాస్త్ర, సాంకేతిక రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి గవరసాన సూరిబాబు, ఎంపిపి పెంకే సత్యవతి, వైస్ ఎంపిపి మిర్యాల రాజా, మున్సిపల్ ఛైర్ పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు, వైస్ ఛైర్మన్లు నెక్కంటి సాయి ప్రసాద్, పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

IN THE COURT OF THE V ADDL. JUNIOR CIVIL JUDGE, KAKINADA
O.S.No. 367 / 2023
Between:
Palika Lakshmipathi & others ...Plaintiff
and
Bondala Uma & another ...Defendants
To:
Defendant-2: Kilimi Vijaya Syamala, W/o. Kilimi Sundara Ramireddy, aged 34 yrs., Housewfe, D.No.16-27/3/3 B, 1st Street, Sambamurthy Nagar, Kakinada, Kakinada District.
పై నెంబరు దావాలో 2వ ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టువారు ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను కావాలని తీసుకొనక ఉద్దేశ్యపూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం ది.21-12-2023 సం॥రం తేదీకి వాయిదా వేసినారు. ఆరోజు ఉదయం 10.30 ని॥లకు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరయ్యి మీ ఆక్షేపణలు తెలియపర్చుకోవలెను. లేనియెడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది. (కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వెలిగొట్ల శ్రీనివాస్
అడ్వకేట్స్ & నోటరీ, డో.నెం.4-148, మాణిక్యనగర్, వలసపాకల, కాకినాడ
సెల్: 9989749211

IN THE COURT OF THE IV ADDL. DISTRICT JUDGE, KAKINADA
E.P. No.61/2021 in ARC No.22/2012
Between:
M/s. Sriram City Union Finance Ltd., rep. by though GPA holder D.Rammohan, Regional Manager, Zonal Office, Rajahmundry ...DHr
and
1) Chilakalapudi Phani Varma
2) Chegondi Subba Rao ...JDrs
JDr1: Chilakalapudi Phani Varma, S/o. Nageswara Rao, aged 46 yrs., D.No.46-2-11, Chintakayalavari Street, Jagannaickpur, Kakinada-2
పై నెంబరు అమలు గ్రంధములో 1వ JDr అయిన మీకు శ్రీ కోర్టువారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనక ఉద్దేశ్య పూర్వకముగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం ది.27-12-2023 తేదీకి వాయిదా వేసియున్నారు. కావున మీరు ఆరోజు ఉదయం 10.30 ని॥లకు మీరు పై కోర్టువారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనిచో మీ పరోక్షముగా మీరు తీర్మానితులు అవుదురు. (కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
GURRAM SRIMANNARAYANA SWAMY
GURRAM ATCHYUTHA SATYA SAI JYOTHI
Advocates
Kakinada, Cell: 9866191397

కమ్యూనిటీ హాలును నిర్మిస్తాం

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

స్థానిక 2వ వార్డు టీచర్స్ కాలనీలో క్రిస్టియన్ కమ్యూనిటీ హాలు నిర్మిస్తామని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ దవులూరి దొరబాబు హామీ ఇచ్చారు. శుక్రవారం రాత్రి ఆంధ్ర బాప్టిస్ట్ చర్చి ఆధ్వర్యంలో టీచర్స్ కాలనీలో గ్రాండ్ క్రిస్టమస్ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న దవులూరికి విశ్రాంత అధ్యాపకులు ఐఇ.జీవన్ కుమార్, బిఎస్.వందనం, కాలనీవాసులు కమ్యూనిటీ హాలు నిర్మాణానికి సహకరించాలని కోరారు. కాలనీలో పెద్దభావి స్థలం ప్రస్తుతం ఖాళీగా ఉన్నందున కొందరు వ్యక్తులు దానిని ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై ఆయన మాట్లాడుతూ మున్సిపల్ అధికారులతో మాట్లాడి ఆ స్థలాన్ని కమ్యూనిటీ హాలు నిర్మాణానికి కేటాయించేలా చర్యలు తీసుకుంటానని, అలాగే క్రైస్తవ మందిరాల నిధుల నుంచి అవసరమైన నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఊబా జాన్ మోసెస్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ఎంఎల్ఏగా దవులూరిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ కాపరి బి.కిరణ్ కుమార్, కౌన్సిలర్‌లు పిట్టా సత్యనారాయణ, పాలిక కుసుమ చంటిబాబు, క్రిస్టియన్ కో ఆప్షన్ సభ్యులు సల్లూరి కళ్యాణ్, విశ్రాంత హెచ్ఎం జివి రాఘవ, బి.జాన్ బా, పిడి ఎండివి.ప్రసాద్, ఆదిత్య కళాశాల ప్రొఫెసర్ పున్నమి చంద్రుడు, హెచ్ఎం బి.అన్నపూర్ణ, స్టేట్ బ్యాంక్ నగదు మేనేజర్ హెలీనా పున్నమి చంద్రుడు, తదితరులు పాల్గొన్నారు.

క్రిస్మస్ వేడుకల్లో మాట్లాడుతున్న దవులూరి

వల్లభ స్వామికి రూ.2.15 లక్షల ఆదాయం

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలం తిరుపతిలోని శృంగార వల్లభ స్వామి ఆలయానికి శనివారం ఒకరోజు వివిధ టిక్కెట్ల ద్వారా రూ.1,47,730, అన్నదాన విరాళాల ద్వారా రూ.58,413, కేశఖండన ద్వారా రూ 9,360లు మొత్తం రూ.2.15 లక్షల ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి పులి నారాయణమూర్తి తెలిపారు. యాత్రికులకు ఉదయం పులిహార ప్రసాదం, మధ్యాహ్నం మహా అన్నదానం నిర్వహించామన్నారు. ఆలయ ఛైర్మన్ కర్రి వెంకట జగదీశ్వరరావు, ధర్మకర్తలు, ఎంపిటిసి సభ్యులు కుంచే బుచ్చిరాజు, అర్చకులు పెద్దింటి నారాయణాచార్యులు, పురుషోత్తమాచార్యులు, ఆలయ సిబ్బంది కృష్ణ, రమేష్, సత్యనారాయణ, స్వచ్ఛంద సేవకులు అంజనీ కుమార్, గ్రామస్తులు సేవలందించారు.

దస్తావేజులు పడిపోయినవి
ఉప్పలగుప్తం మండలం, సరిపల్లి గ్రామంకు చెందిన చవటపల్లి శాంతి, W/o. వీరబాబుకు చెందిన లాండ్ దస్తావేజులు పడిపోయినవి. దస్తావేజులు నెంబర్ 470/2023 జిరాక్స్ నిమిత్తము సామంతకుర్రు నుండి అల్లవరంకు వచ్చుచుండగా మార్గ మధ్యలో పడిపోయినది. దొరికినవారు క్రింది అడ్రస్‌కు అందజేయగలరు.
చవటపల్లి శాంతి
W/o. వీరబాబు, డోర్ నెంబర్: 4-116
మెయిన్‌రోడ్, సరిపల్లి
గోపవరం, ఉప్పలగుప్తం మండలం
డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా
పిన్: 533213, సెల్: 9704698408